neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 18 గురువారం జూన్ 2026 సంపుటి : 15 సంచిక :365 పేజీలు 12 వెల : 5/-

## రెండోవిడతలో గుడిసువాసులకు ప్రాధాన్యం

● 75 వేల గుడిసెవాసుల దరఖాస్తులపై క్షేత్రస్థాయి పరిశీలన

నీలగిరి వార్త ప్రతినిధి



ఇందిరమ్మ ఇళ్లు రెండో విడతలో గుడిసె వాసులకే తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధ వారం హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లపై గృహ నిర్మాణ శాఖ ఉన్నతాధి కారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా గుడిసెల గుర్తింపునకు ప్రత్యేక సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. .

## హైదరాబాద్‌లో రోడ్డుకు ట్రంప్ పేరు సరికాదు

● ఒక నియంత పేరు పెట్టడం ఎంతవరకు సబబు

● సిఎం రేవంత్ నిర్ణయాన్ని తప్పపట్టిన సిపిఎం

న్యూఢిల్లీ,జూన్17నీలగిరి వార్త ప్రతినిధి:

హైదరాబాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయం పక్కన ఉన్న రహదారికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేరు పెట్టాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.ఎ. బేబి తీవ్రంగా వ్యతిరేకించారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో వియత్నాంపై అమెరికా యుద్ధం ఉధృతంగా సాగుతున్న సమయంలో, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట నేత హో చి మిన్ గౌరవార్థం కోల్‌కతాలోని అమెరికా రాయబార కార్యాకు ప్రతీకగా నిలుస్తోందని ఆయన విమర్శించారు. నేటి కాలపు హిట్లర్‌లా మారాలని ఆకాంక్షిస్తున్న ట్రంప్‌ను గౌరవిస్తూ, తెలంగాణ ముఖ్యమంత్రి హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ పక్కన ఉన్న రహదారికి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించడం సరికాదని దుయ్యబట్టారు.

## సైబర్ నేరస్థులు పరాన్న జీవులు

● ప్రజలను మోసగించే వారు సమాజానికి చేటు

● అలాంటివారు జైల్లో ఉండడమే కరెక్ట్

● సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జూన్17నీలగిరి వార్త

సైబర్ నేరస్థులు అమాయక ప్రజలను మోసంచేసి కోట్లాది రూపాయలు కాజేసే పరాన్నజీవులని సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.



## టెలిగ్రామ్ యాప్ నిషేధం బుర్రతక్కువ పని

● కేంద్రం తీరుపై మండిపడ్డ రాహుల్, కేజ్రీవాల్

న్యూఢిల్లీ,జూన్17నీలగిరి వార్త ప్రతినిధి

నీట్–యూజీ రీ–ఎగ్జామ్ నేపథ్యంలో టెలిగ్రామ్ యాప్‌ను తాత్కాలికంగా నిషేధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వివాదాన్ని రేకెత్తించింది. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహా ప్రతిపక్ష నాయకులు ఈ చర్యను తీవ్రంగా విమర్శించారు. 'ఈ చర్య నిజంగా పేపర్ లీక్‌లను నిరోధిస్తుందా' అని వారు సందేహాలు వ్యక్తం చేశారు. పరీక్షా పేపర్ లీక్‌లను అరికట్టడంలో విఫలమైన ప్రభుత్వం విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు 'పేపర్ లీక్ మాఫియాపై చర్యలు తీసుకోవాల్సింది పోయి, టెలిగ్రామ్‌ను నిషేధించారు. ఇది సమస్యకు పరిష్కారం కాదు. దొంగలను పట్టుకోలేక, బాధితుల తలుపులకు తాళం వేస్తున్నారు. లక్షలాది మంది విద్యార్థులు ఏళ్లుగా టెలిగ్రామ్‌ను ఉపయోగించుకుని నోట్స్, టెస్ట్ సిరీస్‌లు, డిస్కషన్‌లతో చదువుకుంటున్నారు. ఆ సౌకర్యాన్ని లాక్కోవడం పేపర్ లీక్‌లకు పరిష్కారం ఎలా అవుతుంది' అని సోషల్ మీడియా ద్వారా రాహుల్ విమర్శించారు. అరవింద్ కేజ్రీవాల్ కూడా ఈ అంశంపై స్పందించారు. 'ఈ రోజు టెలిగ్రామ్‌ను నిషేధించారు. రేపు వాట్సాప్‌ను కూడా నిషేధిస్తారా?' అంటూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించారు. మరోవైపు ఈ నిషేధాన్ని సవాలు చేస్తూ టెలిగ్రామ్, ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ చర్యపై అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ఇది 15 కోట్లకు పైగా భారతీయ వినియోగదారులను శిక్షించడమే. ఈ చర్య అసలు లీక్‌లను ఆపదు' అని వ్యాఖ్యానించారు.

## 2వేల కోట్ల బడ్జెట్ లేకుండా అంత స్కామ్ సాధ్యమా

● హరీష్ వ్యాఖ్యలపై పొన్నం ఆగ్రహం

హైదరాబాద్,జూన్17నీలగిరి వార్త



తెలంగాణ గురుకుల పాఠశాలల టెండర్లలో రూ.2,000 కోట్ల భారీ కుంభకోణం జరిగిందంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్య లపై రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఘాటుగా స్పందించారు. సంక్షేమ శాఖల్లో మొత్తం టెండర్ల విలువే రూ.2 వేల కోట్లు లేనప్పుడు, అంత మొత్తంలో స్కాం జరిగిందని ఎలా అంటా రుని మంత్రి పొన్నం ప్రశ్నిం చారు. ఆధారాలు లేకుండా బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేస్తున్న శాఖలపై విమర్శలు చేయడం సరికాదన్నారు. హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని, వాటిని నిరూపిస్తే ప్రభుత్వం దేనికైనా సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. రాజకీయ లబ్ది కోసం నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని సూచించారు. బలహీన వర్గాల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, అలాంటి వర్గాలను మాటలతో కించపరచే ప్రయత్నాలు చేయొద్దని హితవు పలికారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే లక్ష్యంతోనే సర్ ప్రక్రియను తీసుకొచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

## అంతా సంక్షోభమే...

● దండుపాళ్యం బ్యాచ్ రాష్ట్రాన్ని దోచుకుంటోంది

● జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి సున్నా

● ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కెసిఆర్ మళ్లీ సిఎం

● సర్‌పై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాల్సిందే

● పాలేరు నియోజకవరగ్గ బూత్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



## నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు శుభవార్త

● రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా బస్సు ప్రయాణం

● రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



## కూటమి ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత స్పష్టమైంది: తోట రామకృష్ణ

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న తీవ్ర అసంతృప్తి వల్లే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా నిరసన ర్యాలీలు విజయవంతం అయ్యాయని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, రాజానగరం నియోజకవర్గ పరిశీలకులు తోట రామకృష్ణ అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసరు నిరసనలపై జగన్‌కు వివరణ:ఇటీవల (ఈ నెల 12వ తేదీన) కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన భారీ నిరసన ర్యాలీల వివరాలను ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు తోట రామకృష్ణ వివరించారు. తూర్పుగోదావరి జిల్లాలో ఈ ర్యాలీలు అత్యంత విజయవంతంగా జరిగాయని పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారు.హామీల అమలులో వైఫల్యం:అనంతరం తోట రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, దీనిపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని మండిపడ్డారు. అందుకే వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చిన నిరసన కార్యక్రమాలకు ప్రజల నుంచి స్వచ్ఛందంగా, ఊహించని స్థాయిలో మద్దతు లభించిందన్నారు. జనం స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి కూటమి ప్రభుత్వంపై తమ నిరసనను వ్యక్తపరిచారని తెలిపారు."ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన కూటమి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయం."– తోట రామకృష్ణ, అన్నారు



## ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ కాదు.

నీలగిరి వార్త ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సమాజంలో అసమానతలు పోవాలంటే అందరికీ నాణ్యమైన విద్య అవసరమని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ బడుల్లో చదివి ఐఏఎస్, ఐపీఎస్, సీఎంలు అయినవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవటం నామోషీ అనే ఆలోచన పోవాలని అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లాలోని ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను సీఎం ప్రారంభించారు. స్కూల్‌లో డిజిటల్ క్లాస్‌రూమ్స్, లైబ్రరీ, ల్యాబ్స్, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి అల్పాహారం తిన్నారు. ఆహ్లాదకరంగా ఏర్పాటు చేసిన మైదానంలో సరదాగా విద్యార్థులతో ఫుట్‌బాల్ ఆడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ స్కూల్‌ను సర్కార్ నిర్మించింది. ఆరుట్ల పాఠశాలను పైలట్ ప్రాజెక్టుగా నిర్మించామని తెలిపారు.

● ఆ భావన నుంచి అంతా బయటపడితే మంచిది

● ఇక్కడే మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం

● సర్కార్ బడుల నుంచే ఐఎఎస్,ఐపిఎస్‌లు వచ్చారు

● అందరికీ విద్య లక్ష్యంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు

● కులమాతలకు అతీతంగా విద్య అందించాలన్న లక్ష్యం

● ఆరుట్లలో రూ.15 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్

● స్కూల్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి



# నడిగూడెంలో ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

అభివృద్ధి ప్రదాత కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి జన్మదిన వేడుకలను నడిగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, సర్పంచ్ ల ఫోరం మండల కన్వీనర్ బూత్కూరి వెంకటరెడ్డి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులతో కలిసి కేక్ కట్ చేసారు. అనంతరం మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచులు దున్నా శ్రీనివాస్, గోసుల రాజేష్, దాట్ల నాగేశ్వరరావు,వేల్పుల సోమయ్య, అట్టూరి పుష్పవతి నాగేందర్ రెడ్డి, పాటిబండ్ల రుక్మిణి వెంకటేశ్వరరావు, విమలపంగు సరోజినీ రంగయ్య కేశ గాని సరిత లక్ష్మణ్, సిర్రా రమ్య నాగేందర్,కంభంపాటి సరిత చైతన్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలిని వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి,మొక్క బిక్షపతి,పగడాల ప్రభాకర్ రెడ్డి,శెట్టి సతీష్, పాతకోట్ల నాగేశ్వరరావు,ఎలుగూరి నాగరాజు,నలమాద వీరబాబు,కటికల పుల్లయ్య,గుండు విజయరామారావు,కత్తి విజయ్,నాగవరపు రాము, కాసాని గోపీనాథ్,షేక్ రియాజ్,కుక్కడప్పు భార్గవ్, షేక్ మౌలానా, పాతకోట్ల రాము,బాణాల సతీష్ కుమార్, దున్న రాజు,శ్రీరాముల శ్రీనివాస్ లంజపల్లి వీరబాబు,రేపాకుల సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గారి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాల నాగరాజు సాయిబాబా ఆలయంలో ఆలయ పూజారి రాజశేఖర్ శర్మతో ప్రత్యేక పూజలు చేయించారు.



# నడిగూడెం తహసిల్దారు మంగ బాధ్యతలు స్వీకరణ.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

నడిగూడెం మండలం నూతన తహసిల్దార్ గా లావూరి మంగ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మఠంపల్లి మండలంలో తహసిల్దారుగా పనిచేస్తూ నడిగూడెం మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దారు కు రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.



# దేవరకొండ యూనియన్ బ్యాంక్ నూతన చీఫ్ మేనేజర్‌గా ఎం. నిరంజన్ కుమార్ బాధ్యతల స్వీకరణ

## సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్ఐసి జెడ్ ఎం క్లబ్ మెంబర్ ఇమ్మడి భద్రయ్య

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ యూనియన్ బ్యాంక్ నూతన చీఫ్ మేనేజర్‌గా ఎం. నిరంజన్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో గోదావరిఖనిలో విధులు నిర్వహించిన నిరంజన్ కుమార్, ప్రస్తుతం దేవరకొండకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణానికి చెందిన ఎల్ఐసి సీనియర్ ఏజెంట్, జెడ్.ఎమ్. క్లబ్ నెంబర్ ఇమ్మడి భద్రయ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా, గత 38 నెలలుగా దేవరకొండ యూనియన్ బ్యాంకులో సమర్థవంతంగా విధులు నిర్వహించి, బదిలీపై హైదరాబాద్ వెళ్తున్న మాజీ మేనేజర్ సంతోష్ కుమార్ పున్నను కూడా ఇమ్మడి భద్రయ్య శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు.



# చింత చిగురు -- ఎండు రొయ్యల కూరతో ముడిపడిన బాల్య జ్ఞాపకాలు

## మృగశిర కార్తెతో గ్రామీణ జీవన స్మృతులు మళ్లీ సజీవం

**నీలగిరి వార్త**

మృగశిర కార్తె ప్రారంభం కాగానే గ్రామాల్లో చింత చెట్లు కొత్త చిగుర్లతో కళకళలాడే రోజులు గుర్తుకొస్తున్నాయని పలువురు గ్రామీణులు చెబుతున్నారు. ఒకప్పుడు పిల్లలు స్నేహితులతో కలిసి చింత చెట్లు ఎక్కి చిగుర్లు సేకరించడం గ్రామీణ జీవితంలో భాగంగా ఉండేదని వారు గుర్తు చేసుకుంటున్నారు. మేచరాజుపల్లి గ్రామానికి చెందిన పలువురు పెద్దలు తమ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ, చింత చెట్లపై ఎక్కి పాటలు పాడుకుంటూ చిగుర్లు సేకరించిన రోజులు మరువలేనివని పేర్కొన్నారు. ఇంటికి తీసుకొచ్చిన చింత చిగురుతో తల్లులు ఎండు రొయ్యలు కలిపి వండిన కూర కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేకమైన విందుగా ఉండేదని తెలిపారు. చింత చిగురు -- ఎండు రొయ్యల కూరలో కేవలం రుచి మాత్రమే కాకుండా కుటుంబ అనుబంధాలు, ప్రకృతితో మమేకమైన జీవన విధానం, గ్రామీణ సంస్కృతి ప్రతిబింబించేవని పెద్దలు పేర్కొన్నారు. అయితే కాలక్రమేణా గ్రామా ల్లో చింత చెట్ల సంఖ్య తగ్గిపోవడం, పిల్లలు ప్రకృతికి దూరమవడం, మొబైల్ ఫోన్ల వినియోగం పెరగడం వంటి కారణాలతో ఆ ఆనంద క్షణాలు కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు ప్రకృతి ప్రసాదంగా లభించిన చింత చిగురును నేడు మార్కెట్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది గ్రామీణ జీవన విధానంలో వచ్చిన మార్పులకు నిదర్శనమని వారు అభిప్రాయ పడుతున్నారు. "చింత చిగురు కొనుక్కోగలుగుతున్నాం.. కానీ ఆ బాల్యాన్ని, ఆ స్నేహాన్ని, ఆ అమ్మ చేతి వంట రుచిని ఎక్కడ కొనగలం?" అనే ప్రశ్న నేటి తరానికి ఆలోచింపజేస్తోంది. కాలం మారినా చింత చిగురు -- ఎండు రొయ్యల కూర వాసన వస్తే బాల్య జ్ఞాపకాలు కళ్లముందు మెదులుతూనే ఉంటాయని గ్రామీణులు చెబుతున్నారు.




# ప్రజాసేవలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి...

## రూ.1938 కోట్ల నిధులతో అభివృద్ధి పరుగులు...

## ఎర్నేని ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు.....

**నీలగిరి వార్త సూర్యాపేట జిల్లా :**

ప్రజాసేవను పరమావధిగా భావిస్తూ ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్న కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి నలమాద పద్మావతి ఉత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డి రాజకీయ, సామాజిక సేవలను కొనియాడిన ఎర్నేని మాట్లాడుతూ మహిళా నాయకత్వానికి ఆమె నిలువెత్తు నిదర్శనమని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆమె చూపుతున్న చొరవ, అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం ఆమెను ప్రత్యేక నాయకురాలిగా నిలబెట్టాయని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు రూ. 1938 కోట్ల నిధులను తీసుకువచ్చి రహదారులు, తాగునీటి సదుపాయాలు, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, పట్టణ మౌలిక వసతులు, సంక్షేమ కార్యక్రమాల అమలులో వేగం పెంచి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ప్రగతి ప్రదాతగా పద్మావతి ఉత్తమ్ రెడ్డి నిలిచారని తెలిపారు. ప్రజల అవసరాలను నేరుగా తెలుసుకునేందుకు నిరంతరం ప్రజల్లో ఉంటూ, ప్రతి వర్గానికి అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఆమె ప్రజా ప్రతినిధిగా విశేష గుర్తింపు పొందారని అన్నారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత, పారదర్శకతకు ప్రతీకగా నిలుస్తూ ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలిగా పద్మావతి ఉత్తమ్ రెడ్డి ఎదిగారని కొనియాడారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలు, పట్టణ ప్రాంతాల్లో సమాన అభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, సామాన్య ప్రజలకు అండగా నిలుస్తూ, నిస్వార్థ సేవతో రాజకీయాలకు ఆదర్శంగా నిలిచిన ఆమె మరిన్ని ఉన్నత




శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కోదాడ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఆమె చేపడుతున్న కృషి మరింత విజయవంతం కావాలని, భగవంతుడు ఆమెకు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలు ప్రసాదించాలని కోరు తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు , సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, కౌన్సిలర్ లు కట్టబోయిన జ్యోతి శ్రీనివాస్, పాశం శ్రీనివాస్, నాగేంద్రమ్మ, కాంగ్రెస్ నాయకులు ఉప్పుగండ్ల శ్రీనివాస రావు, రావెళ్ల కృష్ణారావు మైలారి శెట్టి భాస్కర్ మట్టపల్లి సాలయ్య, కాజా, నెమ్మది దేవమని ప్రకాష్ బాబు, వంటిపులి శ్రీనివాస్, వేమూరి విద్యాసాగర్, గంధం పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గంగాధర మండలంలో రూ. 70 లక్షల అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ని.వ గంగాధర మండలం**

**జూన్ 17,నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని, చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని వివిధ గ్రామాల్లో రూ. 70 లక్షల చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. మంగపేట, నారాయణపూర్,లక్ష్మీదేవిపల్లిగ్రామాలలో రూ.50 లక్షలతో మహిళా సంఘ భవనాల నిర్మాణానికి, లక్ష్మీదేవిపల్లి లో రూ. 19.98 లక్షలతో నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక వికాసానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామాల్లో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి అనుగుణంగా సంఘ భవనాలను నిర్మిస్తు న్నట్లు తెలిపారు. గ్రామీణ



ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందడానికి గ్రామాల్లో ప్రాథమిక ఉప కేంద్ర భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన వన మహోత్సవం లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి 2000 ఈత మొక్కలను నాటారు. గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి రజిత,ఎంపిడిఓ రాము, సింగల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంత్రి మహేందర్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు ముద్దం నగేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్,సర్పంచ్లు లింగాల లింగయ్య, దికొండ బాబాలక్ష్మి మధు, బాసవేని శ్రీనివాస్, దూలం కళ్యాణ్,రామిడి రాజిరెడ్డి,వేముల భాస్కర్,రేండ్ల శ్రీనివాస్ ,బీర్ల ఆనందం,ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సత్తు కనకయ్య, సాగి అజయ్ రావు, మేర్జ కొండయ్య,పడితపల్లి కిషన్, సంపత్, గుజ్జుల బాపురెడ్డి,అట్ల శేఖర్ రెడ్డి, దూలం వీరేశం,కంకణాల రాజ గోపాల్ రెడ్డి,సాయిగౌడ్,ప్రభాకర్ , ప్రేమ్ కుమార్ ,గడ్డం అంజయ్య,అత్తపురం తిరుపతి, బత్తిని సత్యనారాయణ, కరీం, గుండవేని తిరుపతి,కోలేపాక మల్లేశం, కొల ప్రభాకర్,వంగల శ్రీధర్, శంకరయ్య ,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన స్కూల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

## బి ఆర్ ఎస్ పార్టీ నవాబుపేట్ మండల అధ్యక్షులు ఏ.దయాకర్ రెడ్డి

### స్కూల్ యజమానియానికి శుభాకాంక్షలు తెలియజేశారు

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండలంలో సాంస్కృతి స్కూలు అన్ని రంగులాలతో ఆర్భాటాలతో ప్రారంభించిన కరణం రఘు కు శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులు మాట్లాడుతూ నవాబుపేట్ మండలంలో ఇంత పెద్ద మొత్తం స్థాయిలో స్కూలు నిర్మించడం చాలా సంతోషకరమన్నారు విద్యార్థులకు మంచి విద్య బోధన అందించడానికి ముందుకు వచ్చినందుకు ఉపాధ్యాయ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులకు ఉన్నతమైన విద్యను బోధించి మంచి లక్ష్యాలను చేకూర్చే విధంగా వారికి విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. గౌస్, బార్వాది రాఘవేందర్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జూన్ 17 :**

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత రెడ్‌గ్రామ్ కంది, మినుములు, పెసర్లు విత్తనాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడం ద్వారా పప్పుధాన్యాల ఉత్పత్తి పెరుగుతుందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, నాణ్యమైన విత్తనాల వినియోగం వల్ల దిగుబడులు పెరిగి రైతులకు అధిక లాభాలు చేకూరుతాయని తెలిపారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, సాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. తాండూరు నియోజకవర్గంలోని రైతుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని, రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం ప్రగతిఅన్నదాత సంతోషమే ప్రభుత్వ లక్ష్యం.. రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్ రెడ్డి , ఏఎంసీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు , ఆత్మ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి , ఏడీఏ అరుణ ,మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎల్లకొండ గ్రామంలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయించిన

## గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో మేన్ చౌరస్తా లో ఐమాక్స్ లైట్లు బిగించడంతో గ్రామ ప్రజలు ఎంతో ఆనంద వ్యక్తం చేశారు గ్రామ అభివృద్ధికి సర్పంచ్ చేస్తున్న కృషికి గ్రామంలోని ప్రజలు ఆయనను పలువురు అభినందించారు గ్రామంలో ఇలాంటి అభివృద్ధి పనులు చేస్తే సర్పంచ్ కి గ్రామ ప్రజలు ఎంతో రుణపడి ఉంటారని ప్రజలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రామచందర్. వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కుమ్మరి శివ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# సుమారు 100 సంవత్సరాలనుండి ఉన్న దారిని కబ్జా

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఏండ్లనాటి త్రోవను మూసేసిన మల్కపేట సర్పంచ్‌పై గ్రామస్తుల ఆగ్రహం సంబంధించిన అధికారులు గ్రామానికి వచ్చి నిజానిజాలను గుర్తించి న్యాయం చేయాలని గ్రామస్తులు ఆరోపణలు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని మల్కాపేట గ్రామంలో అధికారం అండతో దారి సైతం కబ్జా? అని గ్రామస్తులు ఆరోపణలు సుమారు 100 సంవత్సరాల నుండి ఉన్న దారిని కబ్జా చేసి దారి లేకుండా చేసిన సర్పంచ్ ఏండ్లనాటి త్రోవను మూసేసిన మల్కపేట సర్పంచ్‌పై గ్రామస్తుల ఆగ్రహం మల్కపేట గ్రామంలో అధికార బలంతో ఏండ్లుగా ప్రజలు ఉపయోగిస్తున్న త్రోవను సర్పంచ్ మూసివేశారంటూ గ్రామస్తులు, యువకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధి హోదాలో ఉండి ప్రజల అవసరాలను తీర్చాల్సింది పోయి, ఆక్రమించడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారం ఉందని ప్రజల దారులను కూడా కబ్జా చేయవచ్చా?", "ఏండ్లుగా ఉన్న త్రోవను మూసివేయడానికి ఎవరు అనుమతి ఇచ్చారు?" అంటూ యువకులు, గ్రామస్థులు నిలదీస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి దారి సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు ఇప్పటికైనా మండల అధికారులు గ్రామంలోకి వచ్చి ఇట్టి దారిని కబ్జా చేసిన వాళ్లను గుర్తించి సరైన న్యాయం చేయాలని గ్రామంలోని యువకులు గ్రామస్తులు తదితరులు మీడియాకు తెలిపారు.





# ప్రైవేట్ పాఠశాలలలో పాఠ్యపుస్తకాల విక్రయాలు ఆపివేయాలి

## జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేత

## టిఎన్ఎస్ఎఫ్..టిజెఎస్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని కోరుతూ టిఎన్ఎస్ఎఫ్,టీజేఎస్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు,టీజేఎస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ లు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు విద్య హక్కు చట్టాన్ని ఉల్లంఘించి పాఠ్యపుస్తకాలను అమ్మడం జరుగుతుందని,మార్కెట్ దొరికే ధర కంటే ఎక్కువ ధరలకు పుస్తకాలను అమ్మి దోపిడీకి పాల్పడడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగింది నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేస్తున్న పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేకపోతే విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.



# ట్రిపుల్ ఐటి బాసరలో సీటు సాధించిన రుద్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ప్రణయ:

**రామడుగు నీలగిరి వార్త**

ఇటీవల నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిష్ఠాత్మకమైన ట్రిపుల్ ఐటీ బాసరలో సీటు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రుద్రారం విద్యార్థిని చిరంజీవి పల్లి ప్రణయను పాఠశాల కుటుంబం బుధవారం ఘనంగా సన్మానించారు. ప్రణయ సాధించిన ఈ విజయం పాఠశాలకు గర్వకారణంగా నిలిచిందని పలువురు అభిప్రాయర్థులను అభినందించారు. విద్యార్థుల విజయాలు గ్రామానికే గర్వకారణమని పేర్కొంటూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత లక్ష్యాలను సాధించాలని వారు ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందానికి దాతలకు పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రియమైన విద్యార్థులకు పోలీసు వారి సూచనలు.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




పాఠశాలలు ప్రారంభమై నూతన విద్యా సంవత్సరంలో అడుగు పెడుతున్న ప్రియమైన విద్యార్థులకు కామారెడ్డి పోలీస్ వారి తరపున శుభాకాంక్షలు తెలుపుతున్నాను. విద్యార్థులు కొత్త ఉత్సాహం, కొత్త ఆశలతో విద్యాలయాలలో అడుగు పెడుతున్నారు మీ రక్షణ మా బాధ్యత. స్వేచ్ఛగా చదువుకోవాలి, ఉపాధ్యాయులు నేర్పే పాఠాలు శ్రద్ధగా నేర్చుకోవాలి, కష్టపడి చదువుకోవాలి. తోటివారితో స్నేహంగా ఉండాలి, చెడు అలవాట్లకు గురి కావద్దు.

మీ లక్ష్యాలను చేరుకోవడానికి మరియు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవడానికి జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించండి: పాఠశాల లేదా కళాశాలకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు ట్రాఫిక్ నియమాలను పాటించండి. రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండండి, వాహనాలను నడిపేటప్పుడు ఏకాగ్రతతో వ్యవహరించండి. విద్యా సంవత్సరంలో మీ సమయం చాలా విలువైనది. సోషల్ మీడియాలో అనవసరమైన సమయాన్ని గడపడం వల్ల చదువుపై దృష్టి తగ్గుతుంది. మీ లక్ష్యంపై పూర్తి దృష్టి పెట్టండి. డ్రగ్స్ మరియు ఇతర వ్యసనాలకు దూరంగా ఉండండి. ఇవి మీ ఆరోగ్యాన్ని, భవిష్యత్తును పూర్తిగా నాశనం చేస్తాయి. చెడు స్నేహాలకు దూరంగా ఉండి, మంచి అలవాట్లను పెంపొందించుకోండి. తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లను క్లిక్ చేయవద్దు. వ్యక్తిగత వివరాలను, బ్యాంక్ వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి. మీ ఉన్నత లక్ష్యాల సాధనలో క్రమశిక్షణే మీ అసలైన ఆయుధం. ఈ విద్యా సంవత్సరం మీకు విజయవంతం కావాలని ఆశిస్తున్నాను అని పట్టణ ఎస్ హెచ్ ఓ నరహరి తెలిపారు.

# ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**కరీంనగర్ జూన్ 17(ప్రజా క్రాంతి)**

కరీంనగర్‌లో వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించి విద్యార్థులు, ప్రయాణికులతో ముచ్చటించారు. స్కూల్, కాలేజీ సమయాల్లో అదనపు బస్సులు నడుపుతున్నామని, మహాలక్ష్మి పథకం తర్వాత పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులు కొనుగోలు చేసినట్లు మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో నెలకు రూ. 2--3 వేల వరకు ఆదా అవుతోందని పేర్కొన్న మంత్రి, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రజాపాలన ప్రభుత్వం ముందంజలో ఉందని చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఆర్టీసీ దేశంలోనే నంబర్‌వన్ ప్రజా రవాణా వ్యవస్థగా ఎదుగుతోందని, 10 వేలకుపైగా బస్సులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. జూన్ 21న నీట్ పరీక్ష రాసే విద్యార్థులకు హాల్‌టికెట్ ఆధారంగా ఉచిత ప్రయాణం కల్పించే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.




# మెడికవర్‌లో అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ గుండె శస్త్రచికిత్స

## -- కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్

**కరీంనగర్ జూన్ 17నీలగిరి వార్త**

మెట్రో నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉండే అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియోవాస్క్యులర్ సర్జరీని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య బృందం విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ రవికుమార్ వెల్లడించారు. బుధవారం ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కొంతకాలంగా ఛాతినొప్పి, తీవ్రమైన ఆయాసం, గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న జగిత్యాలకు చెందిన 54 ఏళ్ల మాధవి చికిత్స కోసం మెడికవర్ ఆసుపత్రికి రాగా, వైద్య పరీక్షల్లో ఆమె గుండెలోని ప్రధాన మైట్రల్ వాల్వ్ మూసుకుపోయినట్లు గుర్తించామన్నారు. సాధారణంగా ఇలాంటి పరిస్థితుల్లో ఓపెన్ హార్ట్ సర్జరీ నిర్వహిస్తారని, అయితే ఆ పద్ధతిలో రోగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుందని వివరించారు. రోగి ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ఛాతి కింది భాగంలో చిన్న గాటు ద్వారా మినిమల్లీ ఇన్వాసివ్ పద్ధతిలో మైట్రల్ వాల్వ్ రీప్లేస్‌మెంట్ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రోగి కుటుంబ సభ్యులకు వివరించగా వారు అంగీకరించడంతో శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. మినిమల్లీ ఇన్వాసివ్ కార్డియాక్ సర్జరీ వల్ల నొప్పి, రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ప్రమాదం తగ్గడమే కాకుండా, రోగి వేగంగా కోలకుంటుందని వివరించారు. ప్రస్తుతం మాధవి పూర్తిగా కోలుకుని ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. అత్యాధునిక వైద్యసేవలను సైతం ఆరోగ్యశ్రీ పరిధిలో అందించి, కొత్త జీవితం ప్రసాదించిన మెడికవర్ వైద్య బృందానికి రోగి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్టులు డాక్టర్ అనీష్ పబ్బ, డాక్టర్ వాసుదేవరెడ్డి, అనెస్థీషియా డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

### మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్,

**నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్**

బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా షాద్‌నగర్‌కు విచ్చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, 22వ వార్డు కౌన్సిలర్లు నడి కూడ అనిత రఘునాథ్ యాదవ్, పిల్లి శారదా శేఖర్, చల్ల వాణి పాండురంగారెడ్డి, ఒగ్గు జయ కిషోర్, జీటీ వసంత శ్రీనివాస్, లక్ష్మీ ప్రసన్న వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు, కార్యకర్తలకు సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం కీలకమని నాయకులు పేర్కొన్నారు.




## నవాబుపేట మండల కేంద్రం లో సంస్కృతి స్కూలు ను ప్రారంభించిన భీమ్ భరత్

### విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేస్తాం కర్ణం రఘు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబ్ పేట మండల పరిధి లో నూతనంగా ఏర్పాటైన సంస్కృతి స్కూల్ ప్రారశీబోస్తవానిక్ ,ముఖ్య అతిథి గా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అభ్యసించి, ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ విద్యాసంస్థలు కూడా విద్యారంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన కొనియాడారు. ఆధునిక సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించడానికి ముందుకు వచ్చిన విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందిస్తూ... విద్యార్థులు పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో. కరణం రఘు,మండల అధ్యక్షులు వెంకటయ్య , బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి,నవాబ్ పెట్ సర్పంచ్ నరసింహ రెడ్డి , సామ సంజీవ రెడ్డి, పులు మామిడి సర్పంచ్ నరసింహులు , యావాపూర్ సర్పంచ్ లక్ష్మణ్, ఎస్ సి సెల్ రామ కృష్ణ , సంగమేశ్ , సురేష్ గౌడ్ , శివ ప్రసాద్ , రాథోడ్ , చించల్ పెట్ సర్పంచ్ అనంత రాములు, పాండు రంగా రెడ్డి, వెంకటేష్ అమీర్ ఖాన్ , ఉప సర్పంచ్ బాలరాజు , ఎం డి అదాన్, దాసు పాఠశాల సిబ్బంది. స్కూల్ ప్రిన్సిపల్ ప్రసన్నకుమార్,విద్యాసంస్థ డైరెక్టర్లు, జయ కాంత్ రెడ్డి,సీతారాం ప్రవీణ్ కుమార్, ఉత్తమ విద్య అందించేందుకు కేరళ మణిపురాసలకు చెందిన అనుభవం ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు...



## హయత్ నగర్ లో ఘనంగా లిటిల్ క్యాంపర్స్ ప్రీ స్కూల్ ప్రారంభం

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

మనసురాబాద్ డివిజన్ పరిధి ప్రగతి నగర్ పక్కన ఉన్న ప్రియదర్శిని కాలనీ, రోడ్ నెంబర్ 14లో నూతనంగా ఏర్పాటు చేసిన 'లిటిల్ క్యాంపర్స్ ప్రీ స్కూల్' రెండవ బ్రాంచ్ ప్రారంభోత్సవ వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు గొంగిడి మనోహర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న గౌడ్, బిజెపి నాయకులు కుంట్లూరు వెంకటేష్ గౌడ్ విచ్చేసి నూతన బ్రాంచ్ ను రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు నాతి చంద్రశేఖర్, బందారపు లింగస్వామి, మధుకర్ రెడ్డిలు విచ్చేసిన అతిథులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో ఇలాంటి ప్రీ స్కూల్స్ పాత్ర ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అనంతరం పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పిల్లల సర్వతోముఖాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కతల గ్రామంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ...!!





విద్యార్థులకు మంచి విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులు కృషి ఎంతగానో అవసరం

ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని కష్టపడి చదవాలి

గ్రామ నాయకులు గంజాయి రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట మండలంలోని ఆర్కతల గ్రామంలో అమ్మ ఆదర్శ పాఠశాల చేర్మెన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు విద్యా పరంగా ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల ఛైర్మన్ మణెమ్మ నాయకులు, గంజాయి రాములు విద్యార్థులకు స్వయంగా నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేటి విద్యార్థులే రేపటి భారత దేశ భవిష్యత్తని, విద్య ద్వారానే సమాజంలో ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదవాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు పాఠశాల అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు [illegible] ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రవీందర్, సుజాత మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, సుజాత, పంచాయతీ కార్యదర్శి స్వప్న,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మియాపూర్ లో సమ్మక్క సారలమ్మ పూజా మహోత్సవ కార్యక్రమం.. పాల్గొన్న ప్రముఖులు..

**మియాపూర్ నీలగిరి వార్త ..**

మియాపూర్‌లో నిర్వహించిన శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల పూజా మహోత్సవ కార్యక్రమానికి రాచమల్ల కృష్ణ పటేల్ వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ ఛైర్మన్ బండి రమేష్ లతో పాటు యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొని అమ్మవార్ల దివ్య ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ప్రార్థించారు. అలాగే రాచమల్ల ఇందు కృష్ణ పటేల్ దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్ ,టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి , బండారు రామచందర్ , బాలింగ్ యాదగిరి గౌడ్ , వీరేందర్ గౌడ్ , కరుణాకర్ గౌడ్ , ప్రవీణ్ గౌడ్ , భాస్కర్ గౌడ్ , ముద్దంగుల తిరుపతి , తాండ్ర రాంచందర్ గౌడ్ , మహేందర్ ముదిరాజ్ , రవికుమార్ గౌడ్ , వాసు , దినేష్ గౌడ్ , గిరి , మహేందర్ తదితరులు పాల్గొన్నారు.






## సిరిసిల్ల పట్టణం లోని సుందరయ్య నగర్ లో షెడ్యూల్డ్ కులముల( ఎస్సీ)బాలుర వసతి గృహం లో ప్రవేశానికి దరఖాస్తులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం లోని సుందరయ్య నగర్ లో గాల షెడ్యూల్డ్ కులముల (ఎస్సీ) బాలుర వసతి గృహం లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాస్ తెలిపారు. వసతి గృహం లో మూడవ తరగతి నుండి పదో తరగతి వరకు వంద మందికి సరిపడా స్వంత భవనం ఉందని. ఇప్పటికే వసతి గృహం లో 45 మంది విద్యార్థులు ఉన్నారని మరో 55 మంది చేరేందుకు ఖాళీలు ఉన్నాయన్నారు. అసక్తి గలవారు ఆదాయ ధృవీకరణ పత్రం. కుల ధృవీకరణ పత్రం. ఆధార్ కార్డు జిరాక్స్. మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ తో సంప్రదించగలరని వార్డెన్ శ్రీనివాస్ కోరారు.



## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవి కుమార్ యాదవ్ చే ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

బుధవారం రోజు కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ లో ఆరోహి ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ చేతుల మీదుగా స్కూల్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ చిన్నపిల్లలకు అందుబాటులో అన్ని సౌకర్యాలతో చక్కటి భవనాన్ని నిర్మించి విద్యార్థులకు తల్లిదండ్రులకు ఫీజుల భారం పడకుండా తక్కువ ఫీజులతో చక్కటి ఇంటర్నేషనల్ స్కూల్ ను ప్రారంభించడం సంతోషంగా ఉంది అన్నారు. స్కూల్ యాజమాన్యం కూడా పిల్లలకు మంచి విద్యను అందిస్తూ తక్కువ ఫీజులు వసూలు చేస్తూ మంచి పేరు ప్రతిష్టలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యజమాన్యం కు శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం డా.. దినేష్ భరత్,రేఖ,విజయలక్ష్మి, అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.



## సాంస్కృతి స్కూల్ ను ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట్ మండలంలో సాంస్కృతి స్కూలు ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ఆయన మాట్లాడుతూ. సంస్కృతి స్కూల్లో అన్ని వసతులు విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. మంచి ఉన్నతమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు మంచి చదువులు చదివి స్కూలుకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని అన్నారు మండలంలో ఇలాంటి మంచి విద్యను అందించడానికి స్కూల్లో ఉంటే ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో. కర్ణం రఘు,మాజీ పిఎసిఎస్ ఛైర్మన్. పోలీస్ రామ్ రెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ గీత సింగ్, నాగిరెడ్డి, శంకర్పల్లి మున్సిపల్ ఛైర్మన్, యస్.ప్రవీణ్, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి నాగిరెడ్డి సర్పంచులు తదితరులు పాల్గొన్నారు





# యోగా లాగే జిమ్‌తోనూ ఆరోగ్యం: తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ప్రస్తుత సమాజంలో ప్రజలకు యోగా కేంద్రాల మాదిరిగానే ఫిట్‌నెస్ సెంటర్ల అవసరం కూడా ఎంతైనా ఉందని తాళ్లపూడి సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్సై) తోట రామకృష్ణ పేర్కొన్నారు. తాళ్లపూడిలోని యూనియన్ బ్యాంక్ వీధిలో కొత్తగా ప్రారంభించిన సేవియర్ ఫిట్‌నెస్ సెంటర్' ను ఆయన తన సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిమ్‌లోని కొన్ని అత్యాధునిక పరికరాలను పరిశీలించిన ఎస్సై, స్వయంగా వాటిపై వ్యాయామం చేసి వ్యూవర్స్‌ను ఉత్సాహపరిచారు. స్థానిక వ్యాపారవేత్త అన్నవరం కుమారుడు, జిమ్ నిర్వాహకుడు కమ్ కోచ్ వెలుగుల ఫణీంద్ర మాట్లాడుతూ.. ఈ సెంటర్‌లో సుమారు 40 రకాల అధునాతన వ్యాయామ పరికరాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ముఖ్యంగా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. జిమ్‌కు వచ్చే వారు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడంతో పాటు, దానికి తగిన సమతుల్య ఆహారాన్ని (డైట్) తీసుకోవడం ప్రాముఖ్యమని సూచించారు. ఈ ఫిట్‌నెస్ సెంటర్ ఒక ఆరోగ్య కేంద్రంలా ప్రజలకు సేవలందిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# తాళ్లపూడి మండల ధాన్యం టార్గెట్ కేటాయింపు పూర్తి: ఏఓ రుచిత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



తాళ్లపూడి – తాళ్లపూడి మండలంలో ధాన్యం సేకరణకు అవసరమైన టార్గెట్‌లు పూర్తిగా కేటాయింపు జరిగిందని మండల వ్యవసాయాధికారి (ఏఓ) రుచిత పేర్కొన్నారు. ఇటీవల ధాన్యం టార్గెట్ విషయమై రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె స్పందిస్తూ.. పూర్తిస్థాయిలో టార్గెట్ కేటాయింపులు జరిగినందున రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని .తాళ్లపూడి మండల రైతుల సమస్యను స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లామని ఆమె తెలిపారు. మండలంలో 2,180 టన్నుల ధాన్యం టార్గెట్ సేకరణకు అనుమతులు కోరగా.. అందుకు సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం 2,000 టన్నుల టార్గెట్‌ను కేటాయిస్తూ అనుమతులు మంజూరు చేసిందని వివరించారు. ఈ తాజా కేటాయింపులతో మండల రైతులధాన్యం సేకరణ సమస్య పూర్తిగాతీరినట్లేనని ఏఓ రుచిత స్పష్టంచేశారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం..!!

## మద్యం తాగి బండి నడిపిన వ్యక్తికి 3 రోజుల జైలు.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జూన్ 17:**



మద్యం సేవించి వాహనం నడిపిన ఓ వ్యక్తికి కోర్టు మూడు రోజుల జైలు శిక్ష విధించింది. రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి. రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తిని గోదావరిఖని ప్రిన్సిపల్ కోర్టు మేజిస్ట్రేట్ వెంకట్ సచిన్ రెడ్డి ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం నిందితుడికి మూడు రోజుల జైలు శిక్ష విధించగా, అనంతరం అతడిని కరీంనగర్ జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ బి. రాజేశ్వరరావు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్‌లో ప్రయాణించరాదని, అతివేగంగా వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు.

# బిషప్ మెంటే బాబు అప్మనజుకు ఘన సన్మానం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం చిడిపి గ్రామంలోని రెవ. ఆర్. ఇసాక్ హోలీ స్పిరిట్ వర్షిప్ చర్చ్ లో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఇటీవల వైఎస్ఆర్ సీపీ క్రిష్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నియమితులైన ప్రముఖ దైవజనులు బిషప్ మెంటే బాబు అప్మనజు చర్చి నందు ఘనంగా సన్మానించారు. ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి దైవజనులు, సంఘ పెద్దలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ?ఈ సన్మాన కార్యక్రమంలో బిషప్ పులి స్వరూప్ కుమార్, బిషప్ జి. జేమ్స్ ప్రకాశ్, బిషప్ కె. ఫ్రాన్సిస్, రెవ. ఆర్. ఇసాక్, రెవ. యన్. వివేకానంద్, రెవ. పి. రాజు, రెవ. పి. యాకోబు, రెవ. పి. ఆకాశ్ రాజు, రెవ. పి. విజయ్ బాబు, రెవ. ఆర్. మోజెస్ తదితరులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా బిషప్ మెంటే బాబు అప్మనజు గారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి, భవిష్యత్తులో వారు క్రైస్తవ మైనారిటీల సంక్షేమం కోసం మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక చర్చి కమిటీ సభ్యులు, మహిళలు మరియు విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# గోదావరి నదిలో స్నానానికి దిగి ఇద్దరు యువకులు గల్లంతు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు – సరదాగా స్నానం చేద్దామని గోదావరి నదిలోకి దిగిన ఇద్దరు యువకులు ప్రమాదవశాత్తూ గల్లంతైన హృదయవిదారక సంఘటన బుధవారం చోటుచేసుకుంది.


నిడదవోలుకు చెందిన నలుగురు యువకులు, రాజమండ్రికి చెందిన ఇద్దరు యువకులు కలిసి మొత్తం ఆరుగురు స్నేహితులు కొవ్వూరు మండలం మద్దూరు లంక గ్రామ శివారులోని గోదావరి నదిలో స్నానం చేయడానికి ప్రణాళిక వేసుకున్నారు.

వీరిలో రాజమండ్రి మంగళవారపుపేటలో రూమ్ లో ఉంటూ కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలం, ఏడిద గ్రామానికి చెందిన పైడిమల ప్రవీణ్ (31) , అతని స్నేహితుడు కిషోర్ (21)రాజమండ్రి ఇద్దరూ కలిసి మిగిలిన స్నేహితుల కంటే ముందుగా మద్దూరు లంక గ్రామ శివారు గోదావరి నది దగ్గరికి చేరుకుని మధ్యాహ్నం సుమారు 12 గంటల సమయంలో ప్రవీణ్, కిషోర్ ఇద్దరూ తమ బట్టలు, షూలను నది ఒడ్డున విడిచిపెట్టి స్నానం నిమిత్తం గోదావరి నదిలోకి దిగారు. అయితే, నదీ ప్రవాహ తీవ్రతకు వారు నీటిలో కొట్టుకుపోయి కనిపించకుండా పోయినట్లు సమాచారం. మిగిలిన స్నేహితులు అక్కడికి చేరుకునే సరికి ఒడ్డున కేవలం వారి బట్టలు, షూలు మాత్రమే కనిపించడంతో ఆందోళనకు గురై పోలీసులకు సమాచారం అందించారు. గల్లంతైన యువకుల కోసం పోలీస్ ఫైర్ సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టగా రాజమండ్రి కి చెందిన మురమళ్ళ ప్రవచన కిషోర్ బాడీ దొరికింది. పైడి మల ప్రవీణ్ కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు సాగుతున్నాయి.





# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై నియోజకవర్గ స్థాయి శిక్షణ సదస్సు ఘనంగా నిర్వహణ









## ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా పనిచేసి ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాలి: షబ్బీర్ అలీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై నియోజకవర్గ స్థాయి శిక్షణ సదస్సు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేకంగా ముద్రించిన బుక్ లెట్ లు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు బిఎల్ఏలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, దానిని కాపాడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియలో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రతి అర్హుడైన ఓటరు జాబితాలో కొనసాగుతున్నాడో లేదో పరిశీలించాలని సూచించారు.

బీజేపీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేసే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ఆయన, ముఖ్యంగా బీజేపీ వ్యతిరేక ఓటర్ల పేర్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. అదే సమయంలో బోగస్ ఓట్లను సృష్టించి ఎన్నికల్లో అనైతిక లబ్ధి పొందాలనే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఇటువంటి ప్రయత్నాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో సమర్థంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు మరియు ఇతర బలహీన వర్గాలకు చెందిన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కార్యకర్తలకు సూచిచారు. ప్రతి గ్రామంలో, ప్రతి బూత్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) చురుకుగా పనిచేస్తూ స్థానిక కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటరు జాబితాలో పేర్లు లేని అర్హులైన యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయించి వారి ఓటు హక్కును కల్పించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్న షబ్బీర్ అలీ, తాను గత 45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి, గాంధీ కుటుంబానికి ఒక సాధారణ సైనికుడిలా సేవలందిస్తున్నానని చెప్పారు. రాజకీయ జీవితంలో ఎన్నో అవమానాలు, ఒత్తిడులు, ప్రలోభాలు ఎదురైనా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ముందుకు సాగానని తెలిపారు.

నలుగురు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో పనిచేసిన అనుభవం తనకు ఉందని, ఆ కాలమంతా కాంగ్రెస్ కార్యకర్తల సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం కృషి చేశానని గుర్తు చేశారు.

అదే స్ఫూర్తితో నేటి కార్యకర్తలు కూడా వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో ఓటరు జాబితాల పరిశీలన అత్యంత కీలకమని పేర్కొన్న ఆయన, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తన పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సంప్రదించి ఎవరి ఓటు కూడా తొలగిపోకుండా చూడాలని అన్నారు. ప్రజల ఓటు హక్కును కాపాడటం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవచ్చని తెలిపారు. ఈ శిక్షణ సదస్సులో మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంధాలయ చైర్మన్, మద్ది చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఐరన్ సందీప్, మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాజా గౌడ్, రమేష్ గౌడ్, నౌసిలాల్ , పాతరాజు, ఆశ బోయిన శ్రీనివాస్, అంకం కృష్ణారావు, మాజీ మండల అధ్యక్షులు, పండ్ల రాజు ,భీమ్ రెడ్డి, యాదవ రెడ్డి, సుతారీ రమేష్, అనంతరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సుదర్శన్,గోనె శ్రీనివాస్, ఎస్ఎస్ఎల్ జిల్లా అధ్యక్షులు, భూమని బాలరాజ్ ఎస్టీ సెల్, రెడ్డి నాయక్, బీసీ సెల్, నాల శ్రీసాస్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కారంగుల అశోక్ రెడ్డి, నిమ్మ మోహన్ రెడ్డి, తిరుమల గౌడ్, శ్యామ్ రెడ్డి, వైద్య కృష్ణ రావు, ఆనంద్ రావు, పున్న రాజేశ్వర్, చాట్ల రాజేశ్వర్, మసూద్ అలీ, కన్నయ్య, మాజీ కౌన్సిలర్ లు బుజ్జి, కౌన్సిలర్లు, లడ్డు, అంజద్, మాజీద్, వాజిద్, కళ్లెం సత్యం , గ్యార సాయిలు, రామ్మోహన్, యూనిస్, పేరు, ముబషీర్, అలీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ ప్రతినిధులు, బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు మరియు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురవాలని కప్పతల్లి ఆట..!!

**నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జూన్ 17:**

వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులకు పాడి పంటలు బాగా పండాలని కోరుతూ రామగుండం 29వ డివిజన్ లింగాపూర్ గ్రామస్తులు బుధవారం సంప్రదాయ కప్పతల్లి ఆట నిర్వహించారు. గ్రామంలో కరువు పరిస్థితులు తలెత్తకుండా మంచి వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ కప్పను రోకలిబండకు కట్టి ఇంటింటికీ తిరుగుతూ పాటలు పాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక మొక్కులు చెల్లించి, పోచమ్మ తల్లి, హనుమాన్ దేవాలయం, బొడ్రాయి వద్ద అభిషేకాలు నిర్వహించారు. రైతుల పొలాలు పచ్చగా కళకళలాడాలని, గ్రామంలో సుభిక్షం నెలకొనాలని ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి, మాజీ సర్పంచ్ ఇరికిల్ల శంకరయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్సనపెల్లి శ్రీనివాస్, గంగారపు వెంకన్న, పులి లక్ష్మయ్య, కందుల నారాయణ, కొక్కుల శంకర్, ఇజ్జగిరి కనకయ్య, అర్సనపల్లి రాయమల్లు, అర్సనపల్లి మల్లేష్, కాసర్ల భీమయ్య, అర్సనపల్లి భీమలింగు, గోపతి నారాయణ, అర్సనపెల్లి వెంకటేష్, చొప్పదండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# బేతి మహేందర్ రెడ్డి ఖబర్దార్..

### బీజేపీ నేత ఊగిలే సుధాకర్ పటేల్ తీవ్ర విమర్శలు...

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి జూన్ 17**



కరీంనగర్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి ఊగిలే సుధాకర్ పటేల్ నేడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పైబేతి మహేందర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారు. నగరం అభివృద్ధిని చూసి ఓర్వలేకనే మహేందర్ విమర్శలు చేస్తున్నారని సుధాకర్ పటేల్ మండిపడ్డారు కరీంనగర్ అభివృద్ధికి మంత్రి కేంద్రం నుండి 840 కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తుంటే. మహేందర్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టడానికి బండి సంజయ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. గడిచిన ఏడు సంవత్సరాల కాలంలో ఈ నగరానికి అలాగే పార్లమెంటు పరిధిలో తీసుకొచ్చిన విధులపై మేము శ్వేత పత్రం విడుదల చేస్తాం అప్పుడు భేతి మహేందర్ రెడ్డి తప్పు ఒప్పుకొని బండి సంజయ్ కి క్షమాపణలు చెప్పాలి. మహేందర్ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం కాదు చిత్తశుద్ధి ఉంటే గుండు హనుమాన్ ఆలయంలో తడిబట్టలతో ప్రమాణం చేస్తూ ఎంపీ రూపాయి తేలేదని ప్రమాణం చేసే ధైర్యం ఉందా. అని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

# ప్రభుత్వ స్కూల్ కి బావుసాయిపేట ఉపసర్పంచ్ పిల్లలు

### సర్కార్ బడికే జై కొట్టిన ఉప సర్పంచ్ తిక్కల నవీన్ దంపతులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం బావుసాయిపేట ఉపసర్పంచ్ తిక్కల నవీన్ వనిత దంపతులు తమ కుమారులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. తమ ముగ్గురు కుమారులను నవనీత్ దేవన్ష్ వివాన్ బావుసాయిపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 2 వ 3 వమరియు 4 వతరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇది ప్రచారం కోసం చేసిన పని కాదని, గ్రామ ప్రజల్లో నమ్మకం కలిగించేందుకని అన్నారు. బడి మూతపడితే గ్రామ భవిష్యత్తుకే నష్టమని తెలిపారు గ్రామంలో మిగతా వాళ్ళు అందరూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకోవాలి అని తెలిపారు. ఇచ్చట పాఠశాల శ్రీధర్ శ్రీనివాస్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.






# వేములవాడ ఏరియా ఆసుపత్రిలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఏరియా ఆసుపత్రిని డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ నాగేంద్రబాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల వైద్యాధికారిణి డాక్టర్ దివ్యశ్రీతో కలిసి ఆయన ఆసుపత్రిలోని డైసీ వార్డును, అలాగే అక్కడ జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లలకు వేస్తున్న వివిధ రకాల వ్యాక్సిన్ల వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన, మందుల నాణ్యతను స్వయంగా తనిఖీ చేశారు.అనంతరం డాక్టర్ నాగేంద్రబాబు మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే పిల్లలందరికీ సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా డ్యూ లిస్టు ప్రకారం అర్హులైన పిల్లలందరికీ ఖచ్చితంగా వ్యాక్సిన్లు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఏ ఒక్క టీకాలకు దూరం కాకుండా చూసుకోవాలని అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ తనిఖీల్లో ఆసుపత్రి వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# పోక్సో హత్య కేసులో సంచలన తీర్పు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నిందితుడుకి పోక్సో కేసులో 20 సం. జైలు శిక్ష,హత్య కేసులో జీవిత ఖైదు..పోలీసు-ప్రాసిక్యూషన్ సమన్వయంతో నిందితులకు వరుస శిక్షలు.నిందుతుడికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను , పిపి,సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ.చందుర్తి ,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో నమోదైన రెండు కేసుల్లో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన పోక్సో కేసుతో పాటు,అదే బాలిక హత్య కేసులో నిందితుడికి పోక్సో కేసులో 20 సం.హత్య కేసులో జీవిత ఖైదు విధిస్తూ సిరిసిల్ల పోక్సో కోర్టు ప్రధాన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ బుధవారం తీర్పు వెల్లడించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.కేసుల వివరాలు..కోడిమ్యాల్ మండలం శ్రీరాములపల్లి గ్రామనికి చెందిన బండపల్లి నవీన్ అనే వ్యక్తి చందుర్తి మండలం మూడపల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలికను లైంగికా వేధింపులకి గురి చేసిన విషయంలో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి అప్పటి వేములవాడ డిఎస్పీ వెంకటరమణ దర్యాప్తు అనంతరం నిందితుడినీ రిమాండ్ కి తరలించి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేసారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో నమోదైన అదే మైనర్ బాలిక హత్య కేసులో బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడటౌన్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ కోడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామనికి చెందిన బండపల్లి నవీన్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడి రిమాండ్ చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేయడం జరిగింది.

**కోర్టు తీర్పు..**

కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో కోర్టు మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో చందుర్తి వేములవాడ కోర్టు కానిస్టేబుల్స్ లతీఫ్, మహేందర్ , కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల కోర్టులో 15 మంది సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్ వాదించగా,శాస్త్రీయ ఆధారాలు, సాక్ష్యాలు పరిశీలీశీచిన న్యాయమూర్తి నేరము రుజువు కావడంతో నిందితుడైన బండపల్లి నవీన్ కి పోక్సో కేసులో 20 సంవత్సరాలు జైలు శిక్ష,రూ. 7000 జరిమాన , హత్య కేసులో జీవిత ఖైదు రూ.5000/- విధించారు.సమాజంలో నేరం చెసిన వారు ఎవరు కుడా శిక్షల నుండి తప్పించుకోలేరని, శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలీసులు ,ప్రాసిక్యూషన్ వారు వ్యహాత్మకంగా న్యాయ నిరూపణ,న్యాయ విచారణ జరిపి శిక్షలు పడేల చెస్తారని సూచించారు.ఈకేసులలో పకడ్బంధిగా దర్యాప్తు జరిపి నిందితుడికి శిక్ష పడేలా కృషి చెసిన పోక్సో కేసులో అప్పటి విచారణ అధికారి డిఎస్పీ వెంకటరమణ,ప్రస్తుత డిఎస్పీ శ్రీనివాసులు ఎస్ఐ రమేష్,హత్య కేసులో అప్పటి విచారణ అధికారి ఇన్స్పెక్టర్ వెంకటేష్, ప్రస్తుత ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,గత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంట శ్రీనివాస్,కోర్టు మానిటరిశీగ్ ఎస్ఐ రవీందర్ నాయుడు,కోర్టు కానిస్టేబుల్స్ మహేందర్, లతీఫ్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్,పోక్సో కోర్టు కానిస్టేబుల్ వెన్నెల లను జిల్లా ఎస్పీ అభినందిచారు.మైనర్లపై నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా జిల్లా పోలీస్ యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మార్గదర్శకత్వంలో పల్లెల సమగ్రాభివృద్ధి: చైర్మన్ రొండి రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నాగయ్యపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఘనంగా భూమి పూజ చేసిన రొండి రాజువర్షాకాలం ఇబ్బందులు లేకుండా గ్రామీణ రహదారుల పునర్నిర్మాణం పూర్తి చేస్తాం: మార్కెట్ కమిటీ చైర్మన్రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామీణ మండలం నాగయ్యపల్లి గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా అంతర్గత రహదారుల నిర్మాణ పనులు ముమ్మరంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులకు వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించి పనులను ఘనంగా ప్రారంభించారు. వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పల్లెల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు కనీస మౌలిక వసతులను కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని, అందులో భాగంగానే ఈ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు.?భూమి పూజ అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి పల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంకల్పమని కొనియాడారు. గ్రామాల్లో అంతర్గత రహదారుల దుస్థితిని శాశ్వతంగా రూపుమాపేందుకే ఈ సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందని వివరించారు. ముఖ్యంగా ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో రహదారులు బురదమయంగా మారి, గ్రామస్తులు, పాఠశాలలకు వెళ్లే చిన్న పిల్లలు, వాహనదారులు పడే ఇబ్బందులను తాము ముందే గుర్తించామని ఆయన పేర్కొన్నారు. వర్షాలు పడకముందే యుద్ధప్రాతిపదికన ఈ నూతన రహదారుల ఏర్పాటును పూర్తి చేసి, ప్రజలకు రవాణా సౌకర్యాన్ని సులభతరం చేస్తామని భరోసా ఇచ్చారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు, కాంట్రాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.?గ్రామాల్లో కేవలం రోడ్లే కాకుండా, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల వంటి అన్ని మౌలిక వసతులను క్రమపద్ధతిలో పూర్తి చేస్తామని రొండి రాజు స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరవుతున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ గ్రామాలను ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని హామీ ఇచ్చారు. పల్లెల అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు సైతం సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్, వినోద్ వార్డు సభ్యులు, గ్రామ ముఖ్య నాయకులు, యువకులు మరియు స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో స్వస్తి వచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.తదుపరి స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఎమ్మెల్యే కి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ డీఈవో భాస్కర శర్మ గారు స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు అనంతరం ఆలయ ప్రాంగణంలోని శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. శ్రావణ్ కుమార్, ప్రోటోకాల్ అండ్ టెంపుల్ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, నూగురి నరేందర్ టెంపుల్ ఇన్స్పెక్టర్ గౌతమ్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# అడ్వాన్స్డ్ ట్రైనింగ్ కోర్సుల ప్రవేశాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో యువతకు మెరుగైన సాంకేతిక విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ ఐటీఐ, తాడ్వాయిలో అందుబాటులో ఉన్న అడ్వాన్స్డ్ ట్రైనింగ్ కోర్సుల ) ప్రవేశాల పోస్టర్లను ఆవిష్కరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఎస్సీ (10వ తరగతి) ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఏటీసీ కోర్సుల్లో ప్రవేశాలకు అర్హులని తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ, తాడ్వాయిలో మొత్తం ఆరు అడ్వాన్స్డ్ ట్రైనింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ఈ కోర్సులు విద్యార్థులకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందించి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను 2026 జూన్ 30వ తేదీలోపు సమర్పించాలని సూచించారు. ప్రవేశాలు, కోర్సుల వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ, తాడ్వాయి కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఐటీఐ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.




# యశశ్రీ యాజమాన్యం ఆధ్వర్యంలో బ్యాట్ కిడ్స్ అందజేత.

**కోటగిరి, జూన్ 17, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి పోలీస్ స్టేషన్ స్థానిక ఎస్సై శ్రీనివాస్ బుధవారం కోటగిరి మండల కేంద్రంలోని ప్రవేట్ పాఠశాల యశశ్రీ యాజమాన్యం ఆధ్వర్యంలో పి అనిల్ కుమార్ సహాయంతో రెండు బ్యారి గేట్స్ అందించడం జరిగింది, ఈ సందర్భంగా పిల్లలకు చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమైన ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ కూచి సిద్దు, వైస్ చైర్మన్ బొట్టె గజేందర్ కప్ప సంతోష్, బీర్కూర్ శ్యామ్, పి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# స్వర్ణ నరసమ్మకు ఘన నివాళులు





### విప్లవోద్యమానికి ఆమె చేసిన సేవలు మరువలేనివి

### కవి రచయిత ఎన్ తిర్మల్

### టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్ 17:**

ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు స్వర్ణ సుబ్బారావు మాతృమూర్తి స్వర్ణ నరసమ్మ ఈనెల 7వ తేదీన పరమపదించారు. బుధవారం వారి స్వగ్రామమైన కొణిజర్ల మండలం పెద్దగోపతి గ్రామంలో నరసమ్మ దశదిన కర్మలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు ప్రముఖ కవులు, రచయితలు, కళాకారులు, ఆమె మృతికి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ నల్లమోతు తిరుమలరావు, తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావులు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా స్వర్ణ నరసమ్మ ఎన్నో ప్రజా ఉద్యమాలకు మద్దతునిస్తూ తోడుగా నిలిచారని కొనియాడారు. ఆమె చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమన్నారు. మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోరంపూడి ప్రసాద్, సీనియర్ జర్నలిస్ట్ కవి కట్టెకోల చిన నరసయ్య, సీనియర్ జర్నలిస్టులు వేదగిరి శ్రీనివాసరావు, ప్రముఖ కళాకారులు ఎస్ సంగమేశ్వర ప్రసాద్, జానపద కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు పమ్మి రవి, సిపిఎం నాయకులు తాళ్లపల్లి కృష్ణ, చెరుకుమల్లి కుటుంబరావు, ప్రజాపంథానాయకులు కే శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర సేన వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవరపు జగదీష్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పరుచూరి నరసింహారావు, జిల్లా నాయకులు చిగుళ్ల నవీన్, ప్రముఖ విద్యావేత్త దామా వెంకటేశ్వరరావు, మాజీ టీఎన్జీవో అటవీ శాఖ జిల్లా అధ్యక్షులు ఎం చంద్రశేఖర్ లు సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఖాసీం చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విప్లవోద్యమానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.

**స్వర్ణ నరసమ్మ నేత్రాలను దానం చేసిన కుటుంబ సభ్యులు**

స్వర్ణ నరసమ్మ కుమారులు స్వర్ణ సుబ్బారావు, స్వర్ణ వెంకటేశ్వర్లు తమ మాతృమూర్తి నేత్రాలను ఖమ్మం ప్రభుత్వ నేత్రనిధికి దానం చేశారు. నరసమ్మ దశదిన కర్మ సందర్భంగా ఖమ్మం నేత్రనిధి ట్రస్టు అధ్యక్షులు డాక్టర్ ఏ రాఘవరెడ్డి, కార్యదర్శి రాయపూడి అనంతపద్మనాభంలు బుధవారం పెద్దగోపతి గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ఖమ్మం నేత్రనిధి తరపున సర్టిఫికెట్, షీల్డ్ లను అందజేశారు.

**గాదె దివాకర్ సంతాప సందేశం**

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గాదె దివాకర్ స్వర్ణ నరసమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ సంతాప సందేశం పంపించారు. విప్లవోద్యమానికి ఆమె ఎంతో సహకరించి సేవలు చేశారన్నారు. ఆమె చేసిన సేవలను ఉద్యమం ఎన్నటికీ మరువదన్నారు. నరసమ్మ కుటుంబ సభ్యులకు ఆ సందేశంలో ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## టిజి ఐపాస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జూన్-17:**


జిల్లాలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజి-ఐపాస్ క్రింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధికారులతో టిజి-ఐ-పాస్ కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టిజి ఐపాస్ అనుమతులు, టి - ప్రైడ్ పై పథకం అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వివిధ శాఖల అనుమతులకు వేచియున్న ప్రతిపాదనల సమస్యలపై సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. టీ - ప్రైడ్ పథకం క్రింద నూతనంగా ఏర్పాటు చేసిన 12 ఎస్సీ, 13ఎస్టీ యూనిట్లకు ఒక కోటి 35 లక్షల 31 వేల 146 రూపాయల పెట్టుబడి సబ్సిడీని మంజూరు చేయడం జరిగిందన్నారు. పావలా వడ్డీ క్రింద ఒక ఎస్టీ యూనిట్ కు 46 వేల 374 రూపాయల సబ్సిడీ అందించామన్నారు. పరిశ్రమల శాఖ సంక్షేమ శాఖల సమన్వయంతో పథకాలు అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ ప్రవీణ్ కుమార్ , లీడ్ బ్యాంకు మేనేజర్ రవి ప్రసాద్, ఆర్టీవో శ్రీనివాస రావు, ఇడి ఎస్సి కార్పొరేషన్ ముజాహిద్, డిడి గిరిజన శాఖ విజయలక్ష్మి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాస చారి, జిల్లా ఉపాధికల్పన అధికారిణి మాధవి, పరిశ్రమల శాఖ ఏడి నకుల్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ట్స్ కళాశాలలో ఈసెట్ కౌన్సిలింగ్ ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కళాశాలల్లో లెటర్ ఎంట్రీ అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా ఈసెట్ కౌన్సిలింగ్ బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ప్రారంభమైంది. పాలిటెక్నిక్ పూర్తి చేసిన విద్యార్థులు ఈ కౌన్సిలింగ్ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో రెండవ సంవత్సరంలో ప్రవేశం పొందనున్నారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ, ఈసెట్ కౌన్సిలింగ్ ద్వారా అర్హత కలిగిన విద్యార్థులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం అడ్మిషన్లు కల్పించబడతాయని తెలిపారు. ఈ కౌన్సిలింగ్ 17 నుండి 19 వరకు నిర్వహించబడుతుందని ఆమె పేర్కొన్నారు. కౌన్సిలింగ్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఆమె విద్యార్థులకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, డాక్టర్ అంజన్ రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల పారిశుధ్యంపై కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆగ్రహం.

### పాఠశాల పని వేళల్లో ముందస్తు అనుమతి లేకుండా వెళ్లిన.

### ఇద్దరు పాఠశాల సిబ్బంది కి షోకాజ్ నోటీస్ లు .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇంతేజార్ గంజ్‌లో విద్యా ప్రమాణాలు, పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరుపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్‌ను పరిశీలించిన కలెక్టర్, తనిఖీ సమయంలో ఇద్దరు పాఠశాల సిబ్బంది ముందస్తు అనుమతి లేకుండా వెళ్లినట్లు గుర్తించారు. దీనిని తీవ్రంగా పరిగణించిన జిల్లా కలెక్టర్ వారికి షోకాజ్ నోటీస్ లు జారీ చేయవలసింది గా అదనపు కలెక్టర్ వై.వి. గణేష్‌కు సిఫారసు చేశారు. తనిఖీలో పాఠశాల ఆవరణ, తరగతి గదులు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా చూడాలని హెడ్మాస్టర్ ను ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు ప్రధానోపాధ్యాయుడిని మందలించి, స్కావెంజర్‌ను మార్చాలని సూచించారు. పాఠశాల ముందు ప్రవహిస్తున్న మురికి కాలువ విద్యార్థులకు ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని హెచ్చరిస్తూ, వెంటనే కాలువకు పై కప్పు గా బండలతో కాలువను కప్పాలని ఆదేశించారు. మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, విద్యార్థుల హాజరు, పాఠ్యపుస్తకాల పంపిణీ తదితర అంశాలపై పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ వారికి అందుతున్న సౌకర్యాలు, విద్యా నాణ్యత, మధ్యాహ్న భోజనం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



పారిశుధ్యం, భద్రత, విద్యా ప్రమాణాల విషయంలో ఎలాంటి రాజీ లేదని స్పష్టం చేశారు. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు, మౌలిక సదుపాయాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, వరంగల్ తహసిల్దార్ శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

## ప్రజల రవాణా సౌకర్యాల మెరుగుదలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది.

### నూతన బస్సు సర్వీస్ ను ప్రారంభించిన.

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం సంగెం మండలం కాట్రపల్లి గ్రామంలో వరంగల్ నుండి ఖిలా వరంగల్, స్తంభంపల్లి, వసంతాపూర్, వంచనగిరి, శాయంపేట, టెక్స్టైల్ పార్కు, సంగెం కుంటపల్లి మీదుగా కాట్రపల్లి వరకు నడిచే నూతన బస్సు సర్వీసును పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే స్వయాన సంగెం వరకు బస్ నడిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, రవాణా సదుపాయాల కల్పనలో ఎలాంటి రాజీ పడబోమని, ప్రతి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అని, మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ వసతి కల్పిస్తున్న ప్రభుత్వం ఇప్పుడు అదే రవాణా రంగాన్ని మహిళల ఉపాధి మార్గంగా మార్చింది అని అన్నారు. మండల మహిళా సమాఖ్యల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి వాటిని తిరిగి సంస్థకే అద్దె ప్రాతిపదికన అందించే విధానాన్ని అమలు చేస్తోంది అని, సంఘాలకు ప్రతినెల స్థిర ఆదాయం సమకూర్చుతుంది అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా మహిళలు ఏకంగా రూ 10 వేల కోట్లు ఆదా చేసుకున్నారు.




# అభివృద్ధి పనులను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలి.

### అధికారులకు పలు సూచనలు చేసిన కలెక్టర్లు, కుడా ఛైర్మన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



వరంగల్ నగర పరిధిలోని చారిత్రక, పర్యాటక ప్రాధాన్యం కలిగిన ఉర్సుగుట్ట ప్రాంతాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ (సీపీవో) అజిత్ రెడ్డి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఉర్సుగుట్ట పరిసర ప్రాంతాల్లో కుడా ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. పర్యాటకులను ఆకర్షించేలా చేపడుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ చర్యలు, సందర్శకులకు కల్పించాల్సిన సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. అనంతరం ఖిలా వరంగల్లు ప్రాంతంలో కొనసాగుతున్న మోటు రిజునవేషన్ అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే రంగ సముద్రం చెరువులో చేపడుతున్న పూడికతీత పనుల పురోగతిని సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. తదుపరి రంగలీల మైదానంలో కొనసాగుతున్న మైదానం చదును అభివృద్ధి పనులను పరిశీలించి నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాల అమలులో సమన్వయంతో పనిచేస్తూ, వరంగల్ నగరాన్ని పర్యాటక, సాంస్కృతిక, పర్యావరణ పరంగా మరింత అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్లు సూచించారు. ఈ పరిశీలనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని, ఆయా పనుల పురోగతికి సంబంధించిన వివరాలను కలెక్టర్లకు వివరించారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No:

# 42వ డివిజన్ లోని ఉర్సు బైపాస్ రోడ్డు, ఆర్టిఏ జంక్షన్ రోడ్డుల ముంపు ప్రాంతా రక్షణ చర్యలు చేపట్టాలి.

**అధికారులు అలసత్వం విడాలి..**

**వరద నీరు సునాయాసంగా వెళ్లేలా చేయాలి.**

**-తెలంగాణ ఉద్యమకారుడు కొల్లూరి యోగానంద్**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని 42వ డివిజన్ ఆర్టిఏ జంక్షన్ నుండి ఉరుసు బైపాస్ రోడ్డు వెళ్లే దారిలో వరద నీరు వల్ల కలిగే నష్టాన్ని కష్టాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు పరిశీలించాలని, ఈ విషయంలో గతంలో జరిగిన ఇబ్బందులను గమనిస్తూ ఈసారి అలాంటి ఇబ్బందులు సమస్యలు రాకుండా ఉండేందుకు కళ్ళు తెరవాలని తెలంగాణ ఉద్యమకారుడు, రిషినంద్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ కొల్లూరి యోగానంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. రంగసాయపేటలోని, తెలంగాణ కాలనీ, లెనిన్ నగర్, సాయి నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, వాటర్ ట్యాంక్ మొదలైన ప్రాంతాల నుండి వర్షాకాలంలో వరద నీరు ఉరుసు బైపాస్ రోడ్డుకు చేరి తీవ్ర అంతరాయానికి గురి చేస్తున్నట్లు చెప్పారు. ప్రధానంగా రోడ్డు పక్కన బాక్స్ డ్రెయిన్ లేదా కచ్చా కాలువ నిర్మించాలని అలా ఉన్నప్పుడే నీరు ఎక్కడ నిలవకుండా కాలువ ద్వారా సునాయాసంగా వెళ్ళిపోతుందన్నారు. కానీ కొందరు డ్రైన్ నిర్మించకుండా చిన్నచిన్న పైప్ లైన్లు వేసి తమకు వెళ్లేందుకు దారి చేసుకోవడం వల్ల వరద ఉధృతి వల్ల ఎక్కువ నీళ్లు నిలబడి ఇండ్లలోకి వస్తున్నాయన్నారు. దీనివల్ల ఉరుసు బైపాస్ రోడ్డు పూర్తిగా జలమయమై తీవ్రమైన ఇబ్బందులు కలిగిస్తున్నట్లు యోగానంద్ చెప్పారు. ఈ సమస్యను గత ఏడాది వర్షాకాలంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇతర అధికారులు స్వయంగా పరిశీలించినట్లు గుర్తు చేశారు. ఈ సమస్యపై సంబంధిత మున్సిపల్ అధికారులకు గతంలో విన్నవించామని అయినా కూడా ఈ ఏడాది కూడా ఆ సమస్య అలాగే ఉందని అన్నారు.






ఇప్పటికైనా అధికారులు స్పందించి వరద నీరు, రోజువారి వాడుకునే నీరు ఉరుసు బైపాస్ రోడ్డు నుండి ఉరుసు గుట్ట వైపు మోరీ ద్వారా వెళ్లేలా ఏర్పాటు చేయాలని యోగానంద్ కోరారు.

# అంగరంగ వైభవంగా శ్రీ భద్రకాళి అమ్మవారి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం.









**శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీ.ఎం. కొనేదెల పవన్ కళ్యాణ్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత మూడు రోజులుగా జరుపబడుచున్న ధ్వజస్తంభప్రతిష్ఠ ఈ రోజు ఉదయం గం|| 08-36 ని||లకు పుష్పగిరి పీఠాధిపతులు శ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతీ స్వామివారి చేతుల మీదుగా జరుపడంతో సుసంపన్నమైంది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ బండ ప్రకాష్, ఇరిగేషన్ ఎస్. ఈ హరివెంకటరామ ప్రసాద్, ప్రముఖ వితరణశీలి తొట్రెడ్డి హృదయ్ కుమార్ రెడ్డి- అర్చన దంపతులు, దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్, దాతలు శ్రీ జారతి వెంకటేశ్వర్లు, గోపాల విజయ్కుమార్, పుప్పాల శివశంకర్, మూల రాంమూర్తి, బొమ్మగాని కృష్ణమూర్తి, పురం సతీష్కుమార్లతో పాటు. దేవాలయ చైర్మన్ డా|| బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు శ్రీయుతులు తొనుపునూరి వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణచందర్, తొగరు క్రాంతి, బింగి సతీష్, మోతుకూరి మయూరి రామేశ్వర్ రావు, గాండ్ల స్రవంతి, నార్ల సుగుణ, పాలడుగుల ఆంజనేయులు, అనంతుల శ్రీనివాస్, సిరివోలు శ్రీధర్ రావు, భక్తులు, దాదాపు 10 వేల మంది పాల్గొన్నారు. ప్రతిష్ఠలో పాల్గొన్న భక్తులందరికీ భద్రకాళీ భక్త సేవాసమితి కన్వీనర్ అయితా గోపీనాథ్ నేతృత్వంలో ఆలయానికి విచ్చేసిన భక్తులంరికీ అన్నప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమం భద్రకాళి శేషు నేతృత్వంలో ఆలయ అర్చకులు, వేదపండితులు, వేదపాఠశాల విద్యార్థుల సమన్వయంతో వర్ధమాన ఆగమ శాస్త్ర పండితులు గుమడవెల్లి గణేశ్ ఆత్రేయ శర్మ కన్నుల పండుగగా ఉత్సవాన్ని నిర్వహించారు. ప్రతిష్ఠ అనంతరం ఆకాశాన్ని తాకుతోందా అన్నట్టుగా కనబడుతున్న ధ్వజస్తంభాన్ని దర్శించిన భక్తులు తన్మయత్వంతో పులకించిపోయారు. ఈ రోజు ఆలయం అంతా భక్తుల భక్తిపారవశ్యంతో మారుమ్రోగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అన్ని ఏర్పాట్లు ఈ.ఓ రామల సునీత పర్యవేక్షించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంతి కొనిదెల పవన్ కళ్యాణ్ ఆలయానికి విచ్చేశారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ పవన్ కళ్యాణ్ కి ఆలయ అర్చకులు, ధర్మకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ అమ్మవారికి చీర, ఓడిబియ్యం, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పవన్ కళ్యాణ్ని చూడటానికి వేలసంఖ్యలో భక్తులు, అభిమానులు గుడికి పోటెత్తారు.

# వేములవాడలో షెడ్యూల్డ్ కులముల బాలికలు ఎస్సి వసతి గృహంలో ప్రవేశానికి దరఖాస్తులు

## వసతి గృహ సంక్షేమ అధికారి లావణ్య

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో గాల షెడ్యూల్డ్ కులముల బాలికలు (ఎస్సి) వసతి గృహం లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతి గృహ సంక్షేమ అధికారి ఎన్. లావణ్య తెలిపారు. వసతి గృహం లో మూడవ తరగతి నుండి పదో తరగతి వరకు వంద మందికి సరిపడా స్వంత భవనం ఉందని. ఇప్పటికే వసతి గృహం లో 30 మంది విద్యార్థులు ఉన్నారని మరో 70 మంది చేరేందుకు ఖాళీలు ఉన్నాయన్నారు. అసక్తి గలవారు ఆదాయ ధృవీకరణ పత్రం. కుల ధృవీకరణ పత్రం. ఆధార్ కార్డు జిరాక్స్. మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోస్ తో కలవాలి అని తెలిపారు ఫోన్ నెంబర్..7032848281 లో సంప్రదించాలని హాస్టల్ వార్డెన్ లావణ్య తెలిపారు.

# ఆర్ట్స్ కళాశాలలో మెగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్ పోస్టర్ విడుదల.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న మెగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్‌కు సంబంధించిన పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం తన ఛాంబర్‌లో విడుదల చేశారు. లక్ష్ ఫౌండేషన్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ డ్రైవ్‌లో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ ప్రాంతాలకు చెందిన మొత్తం 25 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, హెచ్ఆర్‌లు పాల్గొననున్నట్లు వెల్లడించారు. ఉత్తర తెలంగాణలోని అన్ని జిల్లాలకు చెందిన డిగ్రీ, పీజీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, విద్య పూర్తి చేసిన అభ్యర్థులు కూడా ఈ రిక్రూట్మెంట్ డ్రైవ్‌లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. పోస్టర్ విడుదల కార్యక్రమంలో కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి డాక్టర్ జితేందర్, సీనియర్ భౌతిక శాస్త్ర అధ్యాపకులు ప్రవీణ్ కుమార్, లక్ష్ ఫౌండేషన్ ప్రతినిధి సందీప్ రెడ్డి, సీనియర్ మేనేజర్ సునీల్ పాల్గొన్నారు.
ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అర్హులైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.




# సీతారాంపురంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పరకాల పట్టణంలోని సీతారాంపురంలో శ్రీ లక్ష్మీ భూలక్ష్మీ సహిత నాగశిరల (బోడ్రాయి), పోచమ్మ, దుర్గమ్మ, మైసమ్మ, గ్రామదేవతా సహిత నాగేంద్ర, నవగ్రహ మూలతన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో దేవాలయాలు, గ్రామదేవతల ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు, సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దేవతలను ప్రార్థించినట్లు తెలిపారు. సీతారాంపురం ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ మహోత్సవం విజయవంతం కావడం ఆనందదాయకమని అన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, శాలువాతో సన్మానించారు.



# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర వర్తక వాణిజ్య కమిటీ వైస్ చైర్మన్ గా.

## యిరుకుల్ల రమేష్ నియామకం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గంలో 2026-2028 సంవత్సరం వరకు మన సంగ అధ్యక్షులు యిరుకుల్ల రమేష్ కి రాష్ట్ర వర్తక వాణిజ్య కమిటీ వైస్ చైర్మన్ గా ఈ రోజు నియామక పత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు రమేష్ కు సన్మానం నిర్వహించారు.






# జిల్లాలో యూరియా ఎరువుల లభ్యత, సరఫరా ,సజావుగా పంపిణీ లపై సమీక్ష సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో యూరియా ఎరువుల లభ్యత, సరఫరా ,సజావుగా పంపిణీ జరిగే విధానంపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బుధవారం తన ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాలో యూరియా నిల్వలు, డిమాండ్, సరఫరా పరిస్థితులను సంబంధిత అధికారులతో సమీక్షించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.యూరియా పంపిణీ ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, సక్రమంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి , జిల్లా సహకార అధికారి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ లకు యూరియా లభ్యత, సరఫరా పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా నిల్వలు, పంపిణీ కేంద్రాల వద్ద పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





# టీజీవిపి ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి కి వినతి పత్రం అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా లో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో నోట్ బుక్స్ షూస్ స్కూల్ డ్రెస్సెస్ టైం బెల్ట్ అంటూ విద్యను ప్రైవేటు అన్నింటిని అధిక మోతాదులో డబ్బులు వసూలు చేస్తూ నోట్ బుక్స్ చాలా పాఠశాలలు అమ్మడం జరుగుతుంది అని అన్నారు ఇలా చేయడం ద్వారా బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమైతున్నారని పేర్కొన్నారు అలాగే జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో సరైన అనుమతులు లేకుండా కొన్ని పాఠశాలలు నడిపిస్తున్నారు వెంటనే ఆ పాఠశాలల గుర్తింపుని రద్దు చేయాలి అని పేర్కొన్నారు. అలాగే విద్యను వ్యాపారంగా చేసుకుని నడిపిస్తున్నటువంటి ప్రైవేటు విద్యాసంస్థల అధికారులపై చర్యలు తీసుకోవాలని డీఈఓ ని కోరడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై డిఇఓ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్, అభిషేక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎల్ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం మర్తన్నపేట గ్రామానికి చెందిన జవ్వాజి సత్తవ్వ అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు..నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,50,000 రూపాయల విలువ గల ౹ఎూజ ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు.ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



# మూలనపడ్డ వాటర్ ప్లాంట్‌కు మోక్షం..

## త్వరలోనే పునరుద్ధరిస్తామన్న మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఆది శ్రీనివాస్ ఆదేశాలతో వేములవాడలో మున్సిపల్ చైర్మన్ పర్యటన11వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి కొలతలు.. త్వరలోనే పనులు ప్రారంభం?ప్రజా పాలన సభల సమస్యలపై తక్షణ స్పందన.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చైర్మన్ పుల్కం రాజులపై ప్రజల హర్షంప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా మరియు ఆదర్శవంతరా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రధాన లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు స్పష్టం చేశారు. ఇటీవల పట్టణంలో నిర్వహించిన 'ప్రజా పాలన – పట్టణ ప్రణాళిక' వార్డు సభలో 11వ వార్డుకు సంబంధించిన దీర్ఘకాలిక తాగునీటి ఎద్దడి, అంతర్గత రహదారుల దుస్థితిపై స్థానిక కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో పాటు వార్డు నాయకులు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తక్షణమే స్పందించిన ప్రభుత్వ విప్, తానే స్వయంగా చొరవ తీసుకుని క్షేత్రస్థాయికి వెళ్లి ఆయా సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా యుద్ధప్రాతిపదికన పరిష్కార మార్గాలు కనుగొనాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజును ఆదేశించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు బుధవారం 11వ వార్డులో మున్సిపల్ ఉన్నతాధికారులు, సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. గత కొంతకాలంగా సాంకేతిక మరియు కొన్ని అనివార్య కారణాల వల్ల పూర్తిగా మూలనపడ్డ స్థానిక మంచినీటి వాటర్ ప్లాంట్‌ను కౌన్సిలర్ వెంగల అనిత శ్రీకాంత్‌తో కలిసి ఆయన పరిశీలించారు. వేసవి కాలంతో పాటు సాధారణ రోజుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే ఈ ప్లాంట్ పునరుద్ధరణ ఎంతో అవసరమని చైర్మన్ అభిప్రాయపడ్డారు. ఈ మంచినీటి ప్లాంట్‌కు త్వరలోనే మోక్షం కల్పించి, పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టి ప్రజల తాగునీటి అవసరాలకు అనుగుణంగా అందుబాటులోకి తీసుకురావాలని మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన నిధుల మంజూరుకు అవసరమైన చర్యలు వేగవంతం చేయాలన్నారు.?అనంతరం వార్డులోని పలు వీధులు, గల్లీలలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి వారు నిత్యం ఎదుర్కొంటున్న డ్రైనేజీ, రహదారుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అంతర్గత రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారిన దుస్థితిని స్వయంగా గమనించిన ఆయన, సీసీ రోడ్ల నిర్మాణాలపై మున్సిపల్ ఏఈతో చర్చించారు. వెంటనే రంగంలోకి దిగి సంబంధిత ప్రాంతాల్లో కొత్త రోడ్ల నిర్మాణానికి అవసరమైన కొలతలు తీసుకునే కార్యక్రమాన్ని అధికారులతో కలిసి దగ్గరుండి నిర్వహించారు. వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, త్వరలోనే అవసరమైన నిధులు మంజూరు చేయించి సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగంగా ప్రారంభిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు.?పట్టణ ప్రగతిలో భాగంగా వార్డు సభల ద్వారా వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక శ్రద్ధ చూపడం, ఎమ్మెల్యే ఆదేశించిన వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు క్షేత్రస్థాయికి వచ్చి తక్షణమే స్పందించడం పట్ల 11వ వార్డు స్థానిక ప్రజలు మరియు మహిళలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వెంగళ అనిత శ్రీకాంత్ మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యులు పీర్ మొహమ్మద్, మున్సిపల్ ఏఈ అనన్య, స్థానిక వార్డు ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు, వార్డు సిబ్బంది స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.





# అనంతపల్లి గ్రామంలో ఎంపిఎస్ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ

## సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని అనంతపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నూతన విద్య సంవత్సరాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు గ్రామ సర్పంచ్ చిలుక బాబు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ చిలుక బాబు మాట్లాడుతూ మన ప్రభుత్వం మన విద్యార్థుల కోసం అనేక సౌకర్యాలు కల్పిస్తున్నారు మధ్యాహ్న భోజనం, గుడ్లు రాగి జావా వంటి సౌకర్యాలు ప్రభుత్వం అందజేస్తున్నాను వివరించడం జరిగింది మన విద్యార్థి విద్యార్థులకు వారి భవిష్యత్తు కోసం మన రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభ్యాసానికి పెద్దపీట వేయడం జరిగింది మన గ్రామంలో ప్రతి ఒక్క విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని నేను కోరుచున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సుజాత అనిల్ , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వైష్ణవి, కార్యదర్శి ఏ.కవిత , వార్డు సభ్యులు జోగిని పెల్లి ప్రవీణ్ , కంబాల లక్ష్మి, అయితం లహరి శ్రీనివాస్, అయితం అంజయ్య, పాల్గొని విద్యార్థులకు తమ చేతుల మీదుగా ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్ లు అందజేశారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.







# విద్యాసంస్థల బస్సు డ్రైవర్లు భద్రతా నియమాలు పాటించాలి..!!

## నైపుణ్యం కలిగిన డ్రైవర్లనే నియమించుకోవాలి.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ఏసీపీ ఎం. రమేష్.

**నిలగిరి వార్త : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : జూన్ 17 :**

పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సుల డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి జోన్ గోదావరిఖని సబ్‌డివిజన్ పరిధిలోని విద్యాసంస్థల యాజమాన్యాలు, బస్సు డ్రైవర్లకు అవగాహన సదస్సును ఎన్‌టీపీసీ మిలీనియం హాల్‌లో సబ్‌డివిజన్ పోలీసులు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు నైపుణ్యం కలిగిన డ్రైవర్లను మాత్రమే నియమించుకోవాలని పేర్కొన్నారు.విద్యార్థులను ఎక్కించే, దించే సమయంలో నిర్దేశించిన ప్రదేశాల్లోనే బస్సులను నిలిపివేయాలని, డ్రైవర్లు అతివేగంగా వాహనాలు నడపకూడదని, ఓవర్‌టేకింగ్‌కు పాల్పడరాదని సూచించారు. మద్యం సేవించి లేదా సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్లు చేసే తప్పిదాలకు సంబంధిత విద్యాసంస్థల యాజమాన్యాలే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో రామగుండం సీఐ కృష్ణకుమార్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సంతోష్ రెడ్డి, ఎన్‌టీపీసీ ఎస్‌ఐ ఉదయ్ కిరణ్, రామగుండం ఎస్‌ఐ సంధ్యారాణి, రామగిరి ఎస్‌ఐ శ్రీనివాస్, ముత్తారం ఎస్‌ఐ రవికుమార్, పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, బస్సు డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



# మార్కండేయ నగర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ అంజమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు ముఖ్యంగా 3 సంవత్సరాలు నిండిన ప్రతి పిల్లలను అంగన్వాడి కేంద్రాన్ని చేర్పించాలని వారికి పౌష్టిక ఆహారం అంగన్వాడి కేంద్రంలో లభిస్తుందని సిడిపిఓ సౌందర్య తెలిపారు పాల్గొన్న వాళ్లు సిడిపిఓ సౌందర్య సూపర్వైజర్ అంజమ్మ తల్లులు పిల్లలు అంగన్వాడీ టీచర్ కే జ్యోతి మరియు ఆశ వర్కర్ గర్భిణీ స్త్రీలు బాలంతలు తల్లులు కిషోర బాలికలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు

